క్లుప్తంగా

నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు



సిరిసిల్లటౌన్: ధనుర్మాసోత్సవాలను సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఈవో మారుతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 16 నుంచి జనవరి 14 వరకు ధనుర్మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి సేవాకాలం, విశేష ఆరాధన, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 5.30 గంటలకు విష్ణుసహస్ర స్తోత్ర పారాయణం, 6 నుంచి 7 గంటల వరకు తిరుప్పావై ప్రవచనాలను సందుగుల వేణుమాధవాచార్యులు ప్రబోధించనున్నట్లు వివరించారు. జనవరి 1న రాత్రి 7 నుంచి అధ్యయనోత్సవం ఆరంభమవుతుందని, 3న రాత్రి 7.30 గంటలకు పరమపదోత్సవం, 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనం, ఉదయం 10 గంటలకు గరుడసేవ తిరువీధి ఉత్సవం, 11న 27వ పాశురం, కూడారై ఉత్సవం, 13న ఉదయం 11.15 గంటలకు శ్రీగోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం, అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు శ్రీవారి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

23 నుంచి బ్రహ్మోత్సవాలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కేకే మహేందర్ రెడ్డి

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈనెల 23 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెద్దూరి తిరుపతి, రాపెల్లి ఆనందం, మచ్చ ఆంజనేయులు, ప్రవీణ్ జే టోని, మోర రాజు, చెన్నమనేని ప్రశాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

మండలానికి రూ.కోటి నిధులు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ అభివృద్ధి పనులకు ఈజీఎస్ కింద రూ.కోటి మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ ఆఫీస్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. బొప్పాపూర్, గొల్లపల్లిల్లో 2 చొప్పున అంగన్‌వాడీ కేంద్రాలు, రాజన్నపేటకు ఒక అంగన్‌వాడీ కేంద్రం భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఒక్కో భవనానికి రూ.12లక్షల చొప్పున మంజూరైనట్లు వివరించారు. బాకూరుపల్లి, సేవాలాల్‌తండా నూతన గ్రామపంచాయతీలకు రూ.20లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, నాయకులు పందిర్ల లింగంగౌడ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, వంగ మల్లారెడ్డి, గుండాడి రాంరెడ్డి, మండే శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక, మట్టి తరలిస్తే కేసులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలు గ్రామాల్లో అనుమతులు లేకుండా ఇసుక, మొరం, మట్టిని తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ రామచంద్రం అన్నారు. ఆదివారం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అనుమతులు లేకుండా ఇసుక, మొరం, మట్టిని తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో రాత్రిపూట అక్రమదారులు ఇసుకను తరలిస్తున్నారన్నారు. వారిపై ఎస్సై రమాకాంత్‌కు సమాచారం అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.

కార్మిక సంక్షేమ బోర్డు సేవలు వినియోగించుకోవాలి



రుద్రంగి: భవన, ఇతర నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు తీసుకొని కార్మిక సంక్షేమ బోర్డు అందించే సేవలు వినియోగించుకోవాలని వైద్య సిబ్బంది సదానందం, ఉమ కోరారు. ఆదివారం వారు మండలకేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో లేబర్ కార్డు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకొని లేబర్ కార్డు పొందాలన్నారు. వైద్యసిబ్బంది తదితరులున్నారు.

రోడ్డు మరమ్మతు

బోయినపల్లి: మండలంలోని మాన్వాడ నుంచి మల్లాపూర్ వెళ్లే డబుల్ రోడ్డు పలు చోట్ల కంకర తేలి అధ్వానంగా తయారైంది. దీనిపై గతనెలలో సాక్షిలో వచ్చిన కథనానికి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించారు. పలుచోట్ల బీటీవేసి రోడ్డు మరమ్మతు చేశారు.

అదుపు తప్పితే అంతే..!



మండలంలోని బావుసాయిపేట శివారులో సీసీరోడ్డు పక్కన సైడ్‌బర్మ్ లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వేములవాడ-సిరికొండ ప్రధాన రహదారి కావడంతో అధికసంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. రోడ్డు పనుల్లో భాగంగా గ్రామ పరిధిలో సీసీరోడ్డు వేశారు. రోడ్డుపక్కన మొరం పోయాల్సి ఉండగా పోయలేదు. వాహనాలు అదుపుతప్పితే పక్కనే ఉన్న పొలంలో పడిపోయే ప్రమాదముంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపక్కన మొరం పోయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు. – కోనరావుపేట

అంగన్‌వాడీల్లో వసతులేవి?



మండలంలోని పోతుగల్ బీసీ కాలనీలో ఏడాది క్రితం నిర్మించిన అంగన్‌వాడీ భవనాల్లో కనీస వసతులు కరువయ్యాయి. రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు కలిపి నిర్మించిన కొత్త భవనంలో విద్యుత్, నీటి వసతులు ఇప్పటి వరకు కల్పించలేదు. ఒక కేంద్రంలో 15 మంది, రెండో కేంద్రంలో 12 మంది చిన్నారులు ఉన్నారు. చిన్నారులకు అందించే భోజనం తయారీకి నీటి వసతి లేక ఇబ్బంది పడుతున్నారు. మరుగుదొడ్లు ఉన్నా నీటి వసతి లేదు. వెంటనే కేంద్రాల్లో నీరు, విద్యుత్ సౌకర్యం లేకపోవడంపై చిన్నారులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – ముస్తాబాద్



చందుర్తి : మండలంలోని ఎన్గల్, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రోడ్డుకిరువైపులా హరితహారం చెట్లు ఏపుగా పెరిగి రోడ్డు పైకి వచ్చాయి. దీంతో బస్సులు, లారీలు వచ్చే సమయంలో చెట్ల కొమ్మలతో ఇతర వాహనాలకు సైడ్ ఇవ్వడం కష్టంగా మారింది. ద్విచక్రవాహనాలకు తప్ప మిగతా ఏ వాహనం వచ్చినా కిలోమీటర్ల కొద్ది భారీ వాహనం వెనుకాలే వెళ్లాల్సి వస్తోందని వాహనాదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా చెట్ల కొమ్మలను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : నవ్యశ్రీ,
ఆర్ అండ్ బీ ఏఈ, చందుర్తి, సెల్ నెంబర్ : 9121347272

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న పండితులు



ధ్వజస్తంభం వద్ద పండితుల పూజలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పురాతన శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలను ఆదివారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ శివపార్వతుల కల్యాణాన్ని వేద పండితులు ఘనంగా జరిపించారు. ఉదయం ఆలయంలో వేద పఠనం, అవాహిత దేవత పూజ, ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా పల్లకిలో ఊరేగించారు. మూడు రోజుల పాటు కొనసాగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ వేడుకలు ముగిశాయి. పలుగ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులకు అన్నదానం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వడ్నాల నర్సయ్య, ఆలయ కమిటీ ప్రతినిధులు నంది కిషన్, బొమ్మకంటి శ్రీనివాస్, రవీందర్, బొమ్మకంటి భాస్కర్, నాగేంద్రం, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, పారిపల్లి రాంరెడ్డి, వేద పండితులు రాచర్ల దయానంద్ శర్మ, రాచర్ల హన్మండ్లు శర్మ, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించరూ !



కోనరావుపేట: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ప్రహరీ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్నేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు ప్రహరీ కూలిపోయింది. అప్పటి నుంచి ప్రహరీ లేక శునకాలు లోపలికి వస్తున్నాయి. ఆస్పత్రికి రోజూ పలు గ్రామాల నుంచి ప్రజలు వైద్యంకోసం వస్తుంటారు. వీటితో పాటు ఎదురుగా ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారు తమ వాహనాలను ఆస్పత్రిలోపల, ఆస్పత్రి ముందు నిలపడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆరోగ్యకేంద్రానికి ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు.

ముగిసిన స్పోర్ట్స్ మీట్



విజేతలతో నిర్వాహకులు

బోయినపల్లి: మండలకేంద్రంలోని హైస్కూల్ మైదానంలో నెహ్రూ యువకేంద్ర మై భారత్, హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఒక రోజు స్పోర్ట్స్ మీట్ ఆదివారం ముగిసింది. కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షటిల్ పోటీలు నిర్వహించారు. పోటీలో 21 జట్లు పాల్గొన్నాయి. కబడ్డీలో బోయినపల్లి, తడగొండ, వాలీబాల్‌లో నీలోజిపల్లి, కొదురుపాక, మొదటి, రెండో బహుమతులు సాధించాయి. విజేతలకు క్రీడా సామగ్రితో పాటు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, గుంటి శంకర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడగాని వెంకటేశ్, మండల కాంగ్రెస్, బీజేపీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, గుడి రవీందర్‌రెడ్డి, నాయకులు పెంచాల మహేశ్, పిట్టల మోహన్, పీఈటీ బోయిని సంతోష్, తదితరులు ఉన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

బోయినపల్లి: వేములవాడ డిపోనుంచి మండలంలోని స్తంభంపల్లి, బోయినపల్లి గ్రామాల మీదుగా గంగాధర మండలం బూర్గుపల్లి వరకు షటిల్ బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ సర్పంచ్ సంబ లక్ష్మీరాజం ఆదివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిప్రతం అందజేశారు. కరీంనగర్-1 డిపో నుంచి నాగులమల్యాల, బావుపేట, విలాసాగర్, బోయినపల్లి గ్రామాల మీదుగా వేములవాడకు బస్సు నడపాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు సంబ లక్ష్మీరాజం తెలిపారు.

పరామర్శ



తంగళ్లపల్లి: ×సాక్షి× దినపత్రిక సిరిసిల్ల నియోజకవర్గ ఆర్సీ ఇన్‌చార్జి సీనియర్ విలేకరి ఊరడి మల్లికార్జున్ మాతృమూర్తి రామవ్వ ఇటీవల మృతిచెందిగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం తంగళ్లపల్లి కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇక్కడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా చేనేత అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మోర రాజు, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, చేనేత రాష్ట్ర యూత్ నాయకుడు అంకారపు మహేశ్ తదితరులు ఉన్నారు.

చెక్కు అందజేత



తంగళ్లపల్లి: మండలకేంద్రానికి చెందిన ఆకునూరి దేవయ్య ఇటీవల మృతిచెందగా దేవయ్య సతీమణి ఆకునూరి రమకు రూ.7,35,000 ఇన్సూరెన్స్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. శ్రీరామ్‌లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

పేదలకు అన్నదానం



వేములవాడ: మాజీ ఎంపీ మధుయాష్కీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బుర్ర రవితేజ, వివేక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం ఆదివారం చేశారు. మై వేములవాడ ట్రస్టు సభ్యులు మధు మహేశ్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, సంతోష్, రాజేందర్, నంది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న కష్టాలు

- రామకిష్టాపూర్, మహాలక్ష్మి కాలనీల మధ్య ఒర్రెపై కల్వర్టు నిర్మాణానికి రూ.62 లక్షలు మంజూరు
- ఇటీవల పనులకు శంకుస్థాపన
- హర్షం వ్యక్తంచేస్తున్న ప్రజలు



కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ (ఫైల్)

రుద్రంగి: మండలకేంద్రంలోని రామకిష్టాపూర్, మహాలక్ష్మి కాలనీల ప్రజల కష్టాలు తీరనున్నాయి. వర్షాలు కురిసినప్పుడల్లా రెండు కాలనీల మధ్య ఉన్న ఒర్రె దాటేందుకు ప్రజలు ఇబ్బంది పడేవారు. ఒర్రెపై కల్వర్టు నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో రూ.62 లక్షల సీఆర్ఆర్ నిధులు మంజూరయ్యాయి. ఇటీవల కల్వర్టు నిర్మాణ పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

చిన్నపాటి వర్షానికే రాకపోకలు బంద్

చిన్న పాటి వర్షం కురిస్తే చాలు ఒర్రెలో వరద నీరు పారి రామకిష్టాపూర్ కాలనీ, మహాలక్ష్మి కాలనీ, రుద్రంగికి రాకపోకలు నిలిచిపోయేవి. దీంతో పనులు వాయిదా వేసుకొని ఇంట్లో ఉండే పరిస్థితి ఉండేది. కల్వర్టు నిర్మాణం జరిగితే ఆ కష్టాలు తీరతాయని ప్రజలు భావిస్తున్నారు.

మురుగంతా ఒర్రెలోనే..

డ్రైనేజీ నిర్మాణం కాలనీ చివరి వరకు చేపట్టకపోవడం, ఉన్న డ్రైనేజీలు శిథిలమవడంతో ఊరిలోని మురుగంతా వచ్చి ఇక్కడ ఒర్రెలో నిలిచేది. తప్పని పరిస్థితిలో మురుగులోంచి నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి. కల్వర్టు నిర్మాణంతో ఆ కష్టాలు తప్పుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎవరూ పట్టించుకోలేదు



గత ప్రభుత్వాలకు చాలా సార్లు సమస్యను పరిష్కరించాలని కోరాం. ఎవరూ పట్టించుకోలేరు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆనందంగా ఉంది.

– చిత్తిపాక మల్లయ్య, రుద్రంగి

ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు



ఎన్నికల సమయంలో ఒర్రె లోంచి వెళ్లాలంటే ఇబ్బంది ఉందని ప్రభుత్వ విప్‌కు విన్నవించాం. ఇచ్చిన హామీని ప్రకారం ఏడాది లోపే ఒర్రెపై కల్వర్టు నిర్మాణానికి రూ.62 లక్షలు మంజూరు చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

– దేశవేని శ్రీనివాస్, రుద్రంగి

సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడింది. ఇంకా నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒక్కొక్కటిగా సమస్యలన్నీటింటిని పరిష్కరిస్తాం.

– ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే

'క్రైస్తవుల సంక్షేమానికి కృషి'

ఎల్లారెడ్డిపేట: క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బెతల హోం చర్చిలో ఆదివారం క్రైస్తవులతో సమావేశమై వారికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకే మాట్లాడుతూ.. మండలకేంద్రంలో క్రైస్తవుల కోసం శ్మశాన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల క్రైస్తవులకు పండుగ కానుకలు వచ్చే విధంగా ఆర్డీవోతో మాట్లాడుతానని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు గౌస్, లింగంగౌడ్, చెన్ని బాబు, బండారి బాల్‌రెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఇల్లంతకుంట: మండలంలోని రేపాక గ్రామ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ట్రాక్టర్ యూ నియన్ అధ్యక్షుడిగా వాడే లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాచకొండ శ్రీనివాస్, కార్యదర్శిగా రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా నూనె శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా రొండ్ల ముత్యంరెడ్డి, కే పరశురాములు, గొర్ల కమలాకర్, కడకుంట రాయమల్లు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా సీహెచ్ బాల్‌రెడ్డి, తోట గుణవర్ధన్ రెడ్డి, గుర్రం ప్రతాపరెడ్డి ఎన్నికయ్యారు.

క్రిస్మస్ కానుకలు పంపిణీ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్‌లో ఇండిపెండెంట్ పెంతుకోస్తు చర్చిలో ఆదివారం స్కూల్ పిల్లలకు హైదరాబాద్ నుంచి వచ్చిన పాస్టర్ పాలెన్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. పాస్టర్ కిశోర్‌కుమార్, కల్పన, శార, సునీత, రోహిణ, ఆని, ఆర్డెన్, స్టీవెన్, మునిభాయ్, ఇస్సాక్, సంతోష, నతానియల్, దానియేలు గోవర్ధన్, సతీష్, అనూష, మహేశ్వరి, డేవిడ్, రజిత, పలువురు క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న భక్తులకు కోతుల బెడద

వేములవాడ: వేములవాడ రాజన్న సన్నిధిలో కోతుల బెడద పెరిగింది. కొద్ది రోజులుగా భక్తులు తెచ్చుకునే ప్రసాదాలు లాక్కుంటూ దాడికి దిగుతున్నాయి. దీంతో భక్తులు భయంతో పరుగులు తీస్తున్నారు. ప్రసాదాల తయారీ కేంద్రంలోకి చొరబడి వస్తువులను చిందరవందరగా పడేస్తున్నాయి.


సంఘం అభివృద్ధికి కృషి

ఎల్లారెడ్డిపేట: చందుపట్ల రెడ్డి సంఘం సంక్షేమానికి కృషి చేస్తానని నూతన సంఘం అధ్యక్షుడు చందుపట్ల రాంరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడిగా చందుపట్ల రాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాజిరెడ్డి, కోశాధికారిగా చందుపట్ల బాపురెడ్డి, రైటర్‌గా రాంరెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చలికి గజగజ

వీర్నపల్లి: రోజూరోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో మండలకేంద్రంతో పాటు పాలు గ్రామాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. ఆదివారం చలికి తట్టుకోలేక వృద్ధులు, చిన్నారులు చలిమంటలు వే సుకున్నారు. చలికాలంలో వృద్ధులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	01	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	01	336

– వేములవాడ

రజక సంఘం మండల అధ్యక్షుడిగా నర్సయ్య



నర్సయ్యను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

చందుర్తి : మండల రజక సంఘం అధ్యక్షుడిగా సుద్దాల నర్సయ్య (చందుర్తి)ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య తెలిపారు. ఉపాధ్యక్షుడిగా మారుపాక దేవరాజు(లింగంపేట), ప్రధాన కార్యదర్శిగా వనపర్తి సతీశ్(మర్రిగడ్డ), కార్యదర్శిగా ఓరుగంటి రాజు(నర్సింగపూర్), కోశాధికారిగా కొడగంటి గంగాధర్ (మల్యాల)ను ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య తెలిపారు. వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు మొగిలి అంజయ్య, యూత్ సంఘం అధ్యక్షులు రేవంత్ కుంటయ్య, మండలంలోని అన్ని గ్రామాల సంఘం కార్యదర్గ సభ్యులు పాల్గొన్నారు.

సన్మానం



కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న కచ్చకాయల ఎల్లయ్య, వైస్‌చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్ నాయిని ప్రభాకర్‌రెడ్డిని అంబేడ్కర్ సంఘం (మాల) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు, ఎరవెల్లి రాజయ్య, మహేందర్, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాల్‌రెడ్డి, అంబేడ్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.